# నివాస్ న్యూస్
తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 504 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శనివారం.01.11.2025 పేజీలు : 6 వెల : రూ.4




నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

# డఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

**సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ఐక్యతా మార్గాన్ని విద్యార్థులు,యువత అనుసరించాలి**

**నర్సంపేట సీఐ ఎల్ రఘుపతి పిలుపు..!**

**విద్యతో పాటు విలువలతో కూడిన జాతీయ చైతన్యాన్ని విద్యార్థుల్లో నింపడం డఫోడిల్స్ పాఠశాలకే సాధ్యం అని నర్సంపేట సీఐ రఘుపతి చింతల నరేందర్ ను అభినందించారు**

**డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు చూపించిన ఉత్సాహం, క్రమశిక్షణ, దేశభక్తి చూసి గర్వంగా ఉంది – ఎస్సై అరుణ్**






నర్సంపేట :సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ఐక్యతా మార్గాన్ని విద్యార్థులు,యువత అనుసరించాలి. విద్యతో పాటు ఇలాంటి దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా ప్రోత్సాహకరం అని నర్సంపేట సీఐ ఎల్ రఘుపతి  అన్నారు.శుక్రవారం నర్సంపేట పట్టణ కేంద్రం లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలోనీ చెర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకుని వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా నర్సంపేట సీఐ రఘుపతి తనతోపాటు ఎస్సై అరుణ్ పాల్గొని రన్ ఫర్ యూనిటీ 2కె  ను భారీ ఎత్తున్న జాతీయ జండాలతో సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక యువతీ యువకులు,ప్రజలు జాతీయ జెండాలతో ఉత్సాహంగా పాల్గొనటంతో పట్టణమంతా దేశభక్తి నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా నర్సంపేట సీఐ రఘుపతి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండి ప్రయాణిస్తే మెరుగైన సమాజం నిర్మాణం కోసం మరింత కృషి చేసినట్లు అవుతుందని ఆయన ఐడియాలజీ, యూనిటీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని సూచిస్తూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ఐక్యతా మార్గాన్ని యువత అనుసరించాలి. విద్యతో పాటు ఇలాంటి దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా ప్రోత్సాహకరం అని ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డఫోడిల్స్ పాఠశాల చెర్మన్ చింతల నరేందర్ కు ప్రత్యేక అభినందనలు. విద్యతో పాటు విలువలతో కూడిన జాతీయ చైతన్యాన్ని విద్యార్థుల్లో నింపడం డఫోడిల్స్ పాఠశాలకే సాధ్యం అని అభినందనలు తెలిపారు.

డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు చూపించిన ఉత్సాహం, క్రమశిక్షణ, దేశభక్తి చూసి గర్వంగా ఉంది – ఎస్సై అరుణ్

ఉక్కుమనిషి శ్రీ సర్దార్ వల్లభాయి పటేల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మెరుగైన సమాజం కోసం ఆయన చూపిన మార్గాన్ని ఐకమత్యంతో అనుసరించాలని సూచించారు, డఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు చూపించిన ఉత్సాహం, క్రమశిక్షణ, దేశభక్తి చూసి గర్వంగా ఉంది. ఈ రన్ కేవలం కార్యక్రమం కాదు, ఇది యువతలో యూనిటీకి నిదర్శనం అని ఎస్సై అరుణ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ  సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, ప్రైమరీ పాఠశాల ఇంచార్జి శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,సూర్య ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అజారుద్దీన్ అనే నేనుమంత్రిగా ప్రమాణం, శాఖల పై రేవంత్ నిర్ణయం.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. అనూహ్య పరిణామాల వేళ రేవంత్ కేబినెట్ లో అజారుద్దీన్ మంత్రి అయ్యారు.బి జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ వ్యూహాత్మక నిర్ణయంలో భాగంగా అజారుద్దీన్ కు మంత్రి పదవి దక్కింది. రాజ్ భవన్ లో గవర్నర్ మంత్రిగా అజారుద్దీన్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇక.. అజారుద్దీన్ కు కేటాయించే శాఖల పైన రేవంత్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కొందరి మంత్రుల శాఖల్లోనూ మార్పులు ఖాయంగా కనిపిస్తోంది. అజారుద్దీన్ ఎట్టకేలకు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి ఓడిపోయిన అజారుద్దీన్ కు..ఇప్పుడు అక్కడ ఉప ఎన్నిక వేళ మంత్రిగా అవకాశం దక్కింది. రాష్ట్ర మంత్రి వర్గంలో ముస్లిం మైనార్టీ వర్గానికి ప్రాతినిధ్యం లేదు. జూబ్లీహిల్స్ లో మైనార్టీ ఓటింగ్ గెలుపు ఓటములను డిసైడ్ చేయటంలో కీలక భూమిక పోషించనుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో సీటు ఆశించిన అజారుద్దీన్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సిఫారసు చేసారు. కోదండ రెడ్డి తో పాటుగా అజారుద్దీన్ పేరును గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. ఇప్పటి వరకు ఆ ప్రతిపాదనలకు ఆమోదం లభించ లేదు. ఏదైనా సాంకేతిక కారణాలో నిర్ణయం ఆగినా.. ఇతర కోటాలో ఆరు నెలల్లోగా అజారుద్దీన్ ను ఎమ్మెల్సీని చేయాలని రేవంత్ భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు మంత్రిగా అవకాశం కల్పించారు. ఇక.. అజారుద్దీన్ కు మంత్రి పదవి ఖరారు అయిన తరువాత అనేక రకాల చర్చలు తెర మీదకు వచ్చాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల సమయంలో ఒక వర్గం ఓట్ల కోసమే అజారుద్దీన్ ను మంత్రి చేస్తున్నారంటూ బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఎన్నిక తరువాత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. దీని పైన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అభిప్రాయం కోరారు. ఎలాంటి అభ్యంతరాలు రాకపోవటంతో ముందుగా నిర్ణయించిన విధంగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం జరిగింది. సీఎం రేవంత్.. మంత్రులు ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఇక.. అజారుద్దీన్ కు మైనార్టీ సంక్షేమంతో పాటుగా మరో కీలక శాఖ అప్పగిస్తారని చెబుతున్నారు. ఈ మధ్యాహ్నం అజారుద్దీన్ శాఖ పైన అధికారికంగా ఉత్తర్వుల ను జారీ చేయనున్నారు. ఇప్పుడు కేబినెట్ లో మరో రెండు బెర్తులు ఖాళీ ఉన్నాయి. డిసెంబర్ లో పూర్తి స్థాయిలో మంత్రివర్గ ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొందరి మంత్రి పదవులకు ఉద్వాసన.. మరి కొందరికి అవకాశం.. శాఖల మార్పు ఖాయంగా కనిపిస్తోంది.

## ఈరోజు హనుమకొండ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డికి మెమోరండం ఇవ్వడం జరిగింది





హనుమకొండ జిల్లా అక్టోబర్ 31 నివాస్ న్యూస్ ప్రతినిధి:- వరద బాధితులను ఆదుకోవాలని హనుమకొండ పశ్చిమ మండల కమిటీ విజ్ఞప్తి భారీ వర్షాల నుండి ముందస్తు చర్యలు చేపట్టాలి  డ్రాప్ వాల్ నిర్మాణం గోపాల్ పూర్ నుండి వడ్డేపల్లి సమ్మయ్య నగర్ ఇంజనీరింగ్ కాలనీ వరకు నిర్మాణం చేపట్టాలి  ఇండ్లు ధ్వంశం అయిన వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించాలి ఇంటి నంబర్లు అలాట్ చేయాలి పెండింగ్ పట్టాలను ఇవ్వాలి  100 ఫీట్ రోడ్ మరమ్మత్తును తొందరగా పూర్తి చేయాలి మరియు కాలనీ రోడ్స్ కూడా పూర్తి చేయాలి  100 ఫీట్ రోడ్ సెంట్రల్ లైటింగ్ సిస్టం పూర్తి చేయాలి  100 ఫీట్ రోడ్ సైడ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలి కాలనీ రోడ్స్ సైడ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలి వాటర్ టాక్స్ మూడు సంవత్సరాలు రద్దు చేయాలి(2020-2023) 260 సర్వే నెంబర్లు హౌసింగ్ బోర్డ్ ఏరియాలో ఉన్న స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కన్స్ట్రక్షన్ చేయాలి లేదా గవర్నమెంట్ ఆఫీసు లేదా కూరగాయల మార్కెట్ నిర్మాణమైన చేపట్టాలి ఇంజనీరింగ్ కాలనీ ఏరియాలో ఇందిరమ్మ హౌసెస్ నిర్మించి పేదలకు ఇవ్వాలి  ఇంజనీరింగ్ కాలనీ ఏరియాలో వాష్ రూమ్స్ పేద ప్రజల కోసం లేదా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలి   53,56,57 డివిజన్లో సమ్మయ్య నగర్ గోపాల్ పూర్ అమరావతి నగర్ వికాస్ నగర్ గాంధీనగర్ కాలనీలు ఎక్కువ ముంపునకు గురి అయినాయి పై అన్ని విషయాలను మరియు వరద బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి మెమోరండం ఇచ్చి వివరించడం జరిగింది. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో పశ్చిమ మండల కార్యదర్శి వి వీరన్న మరియు మండల కమిటీ సభ్యులు తౌటం వెంకన్న, కుక్కమూడి రవీందర్,జి. అరుణ,బి. లత,కే. ప్రసాద్,డి. రాంబాబు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

## హెలికాప్టర్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే సీఎం సీఎం




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు









# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని
జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు
నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి
ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను
ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# తుపాన్ కు పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్



**కురవి అక్టోబర్ 31(నివాస్ న్యూస్)**

మొ0థా తుఫాన్ బీభత్సం వలన పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం సర్వే నిర్వహించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి కోరారు. కొరవి మండల పరిధిలో మొ0థా తుఫాన్ వలన నష్టపోయిన పత్తి,వరి పంటలను సిపిఐ బృందం పరిశీలించి, రైతాంగాన్ని ఓదార్చి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పత్తి రంగు మారిపోయి తీవ్రంగా రైతాంగ0 నష్టపోయారని, వరి చేతికొచ్చే దశలో తుఫాను తాకిడితో పంట కింద పడిపోయి రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వెంటనే అధికార యంత్రాంగం సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, కొరివి పట్టణ కార్యదర్శి తురక రమేష్, బుర్ర సమ్మయ్య కలగూర నాగరాజు, అప్పాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన సైకలింగ్ రైడర్స్ 72 మంది బాల బాలికలు.

**అసోసియేషన్ విశ్రాంత. పిఈటీ బి గోపాలం**



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా, వనపర్తి జిల్లా, గద్వాల్ జిల్లా, మహబూబ్నగర్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన సైకలింగ్ రైడర్స్ 72 మంది బాలబాలికలు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ విశ్రాంత పీఈటి బి.గోపాలము ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 2 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో జరుగు రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు తరలి వెళ్తున్నట్లు బి.గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా బి.గోపాలము మాట్లాడుతూ రాష్ట్రస్థాయి రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో మా రైడర్స్ రానిస్తారని విశ్వాసం ప్రకటించారు.వీరి వెంట పీఈటిఎస్ రమేష్ కుమార్, పీడీలు రేణుక, స్వప్న, కొత్తకోట పిడీ స్వప్న, సీనియర్ సైకిల్ రైడర్స్ అనూష, దివ్య, ప్రవీణ, రాధమ్మ , జ్యోతి ,నందిని, కీర్తన ఐశ్వర్య,పాల్గొంటున్నారు.

# రుద్రసముద్రం గోదాం వద్ద వడ్ల. కొనుగోలు కేంద్రం ఏర్పటు చేయాలి

**తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం.**




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ మండల పరిధిలోని రుద్రసముద్రం గ్రామ పరిధిలోని ప్రభుత్వ గోదాం వద్ద వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనుకు శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేశాక ధాన్యం నిర్వహించడానికి గ్రామపంచాయతీ పరిధిలో కోట్లాది రూపాయలతో ధాన్యాన్ని నిలువ చేసేందుకు గోదాంను నిర్మించింది. ఈ ప్రాంతంలో కొనుగోలు చేసిన ధాన్యం ఇక్కడే నిల్వ ఉంచుతారు. ప్రజా పంపిణీ బియ్యాన్ని కూడా స్టాక్ పైంట్ గా.ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. గోదాం దగ్గర లోడింగ్ అన్ లోడింగ్ చేయడానికి కూలీలు సదుపాయం అన్ని వసతులు ఉన్నాయని.. మండలంలోని 32 గ్రామ పంచాయతీలు దాదాపు సగానికి పైగా గ్రామాల్లో పొలాలకు సాగునీరు అందడంతో రైతులు వరి సాగు చేస్తున్నారని తెలిపారు. రుద్రసముద్రం గ్రామ గోదాం రహదారి దగ్గర ఉండి అందరికీ అందు బాటులో ఉన్నందునా ఇక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం

**బాలాజీ నగర్‌లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**






**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్, అక్టోబర్ 31**

పోలీసులు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్‌లో బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి 5:30 గంటల వరకు సాగిన ఈ ర్యాలీ, బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమై, ఫైరింగ్ రేంజ్ వరకు వెళ్లి తిరిగి అదే ప్రాంతంలో ముగిసింది. స్వచ్ఛందంగా హెల్మెట్లు ధరించి పాల్గొన్న యువత, కాలనీ వాసులు, విద్యార్థులు మొత్తం 60 మంది ఈ ర్యాలీలో పాల్గొనడం విశేషం. పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రాంత ప్రజల్లో చైతన్యం నింపింది. ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తూ, “పోలీస్ అమరవీరుల త్యాగాలను మనసారా గుర్తించాలి. ఫ్లాగ్ డే ప్రాముఖ్యత ప్రతి పౌరుడు తెలుసుకోవాలి” అని పేర్కొన్నారు. “ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి, పోలీసు విభాగానికి సహకరించాలి” అని విజ్ఞప్తి చేశారు. ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, యువకులు అమరవీరులకు జోహార్లు అర్పించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, సమాజానికి తోడ్పడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇంద్రారెడ్డి, ఏఎస్ఐలు అంజయ్య, శ్రీనివాస్ తో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్య తల్లిదండ్రుల సంఘం కార్యాలయంలో ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి




**నివాస్ న్యూస్ చుంచు పల్లి**

భారతదేశ తొలి ఉప ప్రధాని, దేశ ఏకీకరణలో అజరామరమైన పాత్ర పోషించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా ఐక్య తల్లిదండ్రుల సంఘం కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ మేరకు ఐక్య తల్లిదండ్రుల సంఘం మరియు అలయన్స్ ఆఫ్ టీచర్స్ అండ్ ఎంప్లాయీస్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రోజు మోహన్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుమలాపురం సత్యనారాయణ తదితరులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మారుతి రత్నాకర్ మాట్లాడుతూ .. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని, ఆయన ప్రాథమిక హక్కుల కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించారని తెలిపారు. దేశాన్ని ఏకీకృతం చేయడంలో ఆయన చూపిన దూరదృష్టి, దక్షత రాజ్యాంగం ద్వారా మరింత పటిష్ఠమైందని అన్నారు.అసాధారణమైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడని, ఆయన దార్శనికత,కృషి భారతీయ చరిత్రపై చెరగని ముద్ర వేశాయని చెప్పారు. “ఒక్కొక్క వ్యక్తి తలుచుకుంటే ఎంతైనా సాధించగలరని సర్దార్ పటేల్ మనకు చూపించారు. అందుకే ఆయనను దేశం ఉక్కు మనిషిగా కీర్తించింది” అని రత్నాకర్ అన్నారు.

# తూర్పు నావికాదళ అధిపతిగా సంజయ్ భల్లా

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) తూర్పు నావికాదళ అధిపతి (కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్, కమాండింగ్ ఇన్ చీఫ్)గా సంజయ్ భల్లా శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన కమాండ్ పరేడ్‌లో బాధ్యతలు స్వీకరించారు. రాజేష్ పెంధార్కర్ ఉద్యోగ విరమణ చేయడంతో సంజరు భల్లా ఆ బాధ్యతలు చేపట్టారు. తొలుత ఆయన నావికాదళ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. 1989 జనవరి 1న ఇండియన్ నేవీలో నియమించబడిన వైస్ అడ్మిరల్ సంజరు భల్లా 36 ఏళ్ల తన కెరీర్‌లో కమాండ్ స్టాఫ్ బాధ్యతలు నిర్వహించారు

# కీసరలో ఉత్సాహభరిత ఏక్తా రన్








నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర అక్టోబర్ 31 రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు రాష్ట్రీయ ఏక్తా దివస్(సర్దార్‌వల్లభభాయిపటేల్ జయంతి)ను పురస్కరించుకుని కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఏక్తా రన్‌ను ఘనంగా నిర్వహించారు. కీసర ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్కపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు అధిక ఉత్సాహంతో పాల్గొన్నారు. సర్వీస్ రోడ్‌లో నిర్వహించిన ఈ 2 కిలోమీటర్ల రన్ కుందనపల్లి రోటరీ వద్ద ప్రారంభమై, రాంపల్లి ధయర్ వరకు సాగింది. ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులుమాట్లాడుతూ, దేశ సమైక్యతను కాపాడటం,జాతీయ భావజాలాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు. సర్దార్ వల్లభభాయి పటేల్ దేశసమైక్యతకోసం చేసిన మహత్తర కృషిని ప్రతి భారతీయుడుగుర్తించాలనిపిలుపునిచ్చారు. రన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది,గౌతమి డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు, స్థానిక యువతీయువకులు పాల్గొని ఏక్తా సందేశాన్ని వ్యాప్తి చేశారు.

# తిరువూరు సర్కిల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో - రాష్ట్రీయ ఏక్తా దివస్-దినోత్సవ వేడుకలు

**భారతదేశంలో ఐక్యత సమగ్రత జాతీయ ఏకతా భావాన్ని ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం!**

నివాస్ న్యూస్:సెప్టెంబర్,1 తిరువూరు ప్రతినిధి తిరువూరు పోలీస్ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రీయ ఏక్తా దివాస్ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150.వ జయంతి సందర్భంగా వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం రన్ ఫర్ యూనిటి కార్యక్రమం. మైలవరం ఏసిపి వై.ప్రసాదరావు ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధుల్లో కవాతు చేస్తూ ఐక్యత స్ఫూర్తిని చాటి చెప్పిన పోలీసులు. ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ. భారత దేశ తొలి హెూం మంత్రి మాజీ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని. ఈ కార్యక్రమాన్ని మనం నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. స్వాతంత్ర్య అనంతరం బ్రిటీషు రాజ్యంలో స్వతంత్ర రాజ్యాలుగా ఉన్న వివిధ ప్రాంతాలను సమైక్యతా స్ఫూర్తితో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకం చేశారని గుర్తు చేశారు. ఉక్కు మనిషిగా పేరొందిన ఆయన స్ఫూర్తిని ప్రతిఒక్క భారతీయుడు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో విద్యార్థి,విద్యార్థినీలు తిరువూరు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్

**అవనిగడ్డ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

అవనిగడ్డ నియోజకవర్గం, కోడూరు మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి మొంథా తుపాను కారణంగా జరిగిన పంట నష్టాన్ని స్వయంగా తెలుసుకుని, తుపాను వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యుద్ధ ప్రాతిపదికన పంటనష్టం అంచనా, పరిహారం చెల్లింపు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో, ప్రభుత్వ ముందస్తు సన్నద్ధత మూలంగా నష్టం తీవ్రత తగ్గింది

లక్ష 16 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడి

దెబ్బ తిన్న రహదారులకు వెంటనే మరమ్మతు పనులు

గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్ చర్యలు

పునరావాస కేంద్రాల నుండి ఇంటికి వెళ్లే ముందే బాధితులకు వెయ్యి ఆర్థిక సాయం

మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అవనిగడ్డ నియోజకవర్గం, కోడూరు మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి మొంథా తుపాను కారణంగా జరిగిన పంట నష్టాన్ని స్వయంగా తెలుసుకుని, తుపాను వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

యుద్ధ ప్రాతిపదికన పంటనష్టం అంచనా, పరిహారం చెల్లింపు




ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో, ప్రభుత్వ ముందస్తు సన్నద్ధత మూలంగా నష్టం తీవ్రత తగ్గింది

లక్ష 16 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడి

దెబ్బ తిన్న రహదారులకు వెంటనే మరమ్మతు పనులు

గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్ చర్యలు

పునరావాస కేంద్రాల నుండి ఇంటికి వెళ్లే ముందే బాధితులకు వెయ్యి ఆర్థిక సాయం

# రూ.3 వేల కోట్ల ఆర్థిక నేరం చేసిన నిందితుడిని రూ.2 కోట్లు తీసుకొని వదిలేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్‌పై సస్పెండ్

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31 శ్రీకాంత్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన సీపీ సజ్జనార్ ఆర్థిక నేరస్తుడిని ముంబయిలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకొస్తుండగా, రూ. 2 కోట్ల డీల్ కుదుర్చుకొని వదిలేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్‌నిందితుల నుంచి తీసుకున్న రూ. 2 కోట్లను పైఅధికారులకు ఇచ్చినట్టు ఆరోపణలు శ్రీకాంత్‌తో పాటు అధికారుల పాత్రపై పూర్తి స్థాయిలో దర్యాప్తుకు ఆదేశించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్



# కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు

## ప్రణాళికతో లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలి: మేనేజర్ వెంకట్ రామ్



నివాస్ న్యూస్ పాల్వంచ

గౌరవ ప్రాజెక్టు అధికారి శ్రీ బి. రాహుల్, ఐ.ఏ.ఎస్ ఆదేశానుసారం, ప్రతి నెల రెండవ మరియు చివరి శుక్రవారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించి ఉన్నారు. ఈ మేరకు పాల్వంచ బొల్లోరి గూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ వెంకట్ రామ్, అసిస్టెంట్ మేనేజర్ శ్వేతా అతిథులుగా హాజరయ్యారు.

వక్తలు మాట్లాడుతూ...


విద్యార్థినులకు కెరియర్ బిల్డప్, భవిష్యత్ లక్ష్యాల ప్రణాళిక, పదవ తరగతి తర్వాత విద్యా అవకాశాలు,ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై విపులంగా వివరిస్తూ మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థినులు తమ చదువులో గోల్‌ను నిర్ణయించుకొని, ముందుగానే ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా పదవ తరగతిలో మంచి మార్కులతో పాస్ కావడానికి ఇప్పటి నుంచి ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.శ్రీనగేష్,బి.చెన్నారావు, కే.సురేష్,బి. కిషన్,డి.అర్జున్ రావు,ఎం.గంగా,బి.లలిత, కళావతి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్దినిలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్



నివాస్.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ హాజరై, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుంది. పోలీస్ అమరవీరుల స్మరణోత్సవాల సందర్భంగా పోలీసులు, యువత, ప్రజలు, విద్యార్థులు పోలీసు సిబ్బంది ఇలా 92 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని, వారు స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం అభినందనీయమని ఎస్పీ అన్నారు. అలాగే, విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరవదని, వారి స్మృతికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షకులే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని తెలిపారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు లేదా తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్నవారికి ప్రాణ రక్షణ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు శివశంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్ ఎస్ ఐ లు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు, నరేష్, రాము, రాజా శేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు, తులసిన్య బ్లడ్ బ్యాంక్, స్టాఫ్, ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటను చూసి ఆత్మహత్య చేసుకున్న రైతు



కుమురం భీం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 31

లింగాపూర్ మండలం సీతారాంనాయక్ తండాలో తనకున్న ఏడు ఎకరాల్లో పత్తి, మొక్కజొన్న సాగు చేస్తున్న జాదవ్ బలిరాం(59) బుధవారం రోజు అకాల వర్షానికి దెబ్బతిన్న పంటను చూసి మనస్తాపానికి గురై పురుగుల మందు తాగిన జాదవ్ బలిరాం పరిస్థితి విషమించడంతో ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జాదవ్ బలిరాం మృతి

# వెన్నెల నగర్ స్థలాలను పరిశీలించిన కమిషనర్ సుజాత

## స్థల లబ్ధిదారులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం





నివాస్ న్యూస్ కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాత కొత్తగూడెంలో ఉన్న వెన్నెల నగర్ ప్రభుత్వ స్థల లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం స్థలాన్ని పరిశీలించిన కార్పొరేషన్ కమిషనర్ సుజాత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి సమస్య, కరెంటు సమస్య, రోడ్డు తో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇతర అధికారులతో మాట్లాడుతూ లబ్ధిదారుల సమస్యలన్నీ సమగ్రంగా సమీకరించి పరిష్కారం కోసం కృషి చేయాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్న తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఇండ్లు మంజూరైన వారికి ఇబ్బందులు లేకుండా ఇండ్లు కట్టుకునే విధంగా కృషి చేస్తున్నామని ఆమె అన్నారు. అక్కడ ఉన్న ఇతర అంశాలన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించారు అధికారులను అక్కడికి పిలిపించి వెన్నెలను గారికి అనుకూలమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ అక్కడ సమస్యల పరిష్కారం కోసం ప్రజల ఇబ్బందులు తొలగించడం కోసం స్థలాన్ని పరిశీలించినందుకు అధికారులకు కమిషనర్కు ప్రత్యేక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. నిరుపేదలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పలువురు అధికారులు తోపాటు స్థల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే నాలుగో ప్లేస్ లో హైదరాబాద్



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31

తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరం ఖ్యాతి ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందుతోంది. ప్రస్తుతం దేశంలోనే మేజర్ టెక్నాలజీ హబ్ గా దినదినాభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. సావిల్స్ గ్రోత్ హబ్స్ ఇండెక్స్- 2024 తాజాగా విడుదల చేసిన లిస్టులో హైదరాబాద్ నగరం నాలుగో స్థానంలో నిలిచింది. ఈ లిస్టులో కర్ణాటక రాజధాని బెంగళూరు తొలి స్థానంలో ఉంది. వియత్నాంలోని హెూ చి మిన్ సిటీ ఉంది. మూడో స్థానంలో దేశ రాజధాని దిల్లీ ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఆసియా ఖండం ముందంజలో ఉన్నట్లు సావిల్స్ గ్రోత్ హబ్స్ ఇండెక్స్- 2024 స్పష్టం చేసింది. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఏఏ నగరాలు సమర్థవంతమైన అభివృద్ధిని సాధిస్తాయని నివేదిక అంచనా వేసింది. ఎకానమీ, జనాభా, వ్యక్తిగత సంపద.. తదితర అంశాలను పేరామీటర్స్ గా తీసుకుని వాటిని క్రోడీకరించి రిపోర్టును తయారు చేసినట్లు సావిల్స్ గ్రోత్ స్పష్టం చేసింది.బి సావిల్స్ గ్రోత్ హబ్స్ ఇండెక్స్- 2024 తో కలిపి సావిల్స్ రిసైలెంట్ సిటీస్ ఇండెక్స్ సంయుక్తంగా ప్రపంచవ్యాప్తంగా 230 నగరాల్లో అధ్యయనం చేసింది. వచ్చే పదేళ్లలో ఏఏ నగరాలు అభివృద్ధిలో పోటీపడుతున్నాయో అంచనా వేశారు. ఈ రిపోర్టు ప్రకారం ఫాస్టెస్ట్ డెవలపింగ్ సిటీస్ లోని టాప్ 15 లో 14 నగరాలు ఆసియా ఖండంలోనే ఉన్నట్లు స్పష్టం చేసింది. ఆసియా, ఆఫ్రికా ఖండాల్లో దాదాపు 90 శాతం పట్టణాభివృద్ధి పెరుగుతోందని రిపోర్టు పేర్కొంది. మరోవైపు యూనైటెడ్ నేషన్స్ అంచనా ప్రకారం 68 శాతం ప్రపంచ జనాభా 2050 నాటికి నగరాల్లో జీవిస్తుందని అంచనా వేసింది. హైదరాబాద్ లో టెక్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతోందని సావిల్స్ గ్రోత్ హబ్స్ ఇండెక్స్- 2024 రిపోర్టు పేర్కొంది. హైదరాబాద్ లో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, రియల్ ఎస్టేట్.. తదితర రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపింది. హైదరాబాద్, బెంగళూరు ఐటీ రంగంలో అగ్రగామిగా దూసుకెళ్తున్నట్లు రిపోర్టు ప్రచురించింది. ఈ లిస్టులో బెంగళూరు టాప్ ప్లేస్ లో దూసుకెళ్తున్నట్లు పేర్కొంది

# విషాదం పెళ్లైన మూడు రోజులకే నవ వధువు ఆత్మహత్య



మహబూబ్ నగర్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 31

తెలంగాణ పెళ్లైన మూడు రోజులకే నవ వధువు శ్రీలత(21) పురుగుల మందు తాగింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన వికారాబాద్ కోస్గి మండలం చంద్రవంచలో జరిగింది. అయితే భర్త వేధింపులే తమ కూతురి ఆత్మహత్యకు కారణమని ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. న్యాయం చేయాలంటూ మహబూబ్‌నగర్-తాండూర్ హైవేపై మృతదేహంతో బంధువుల ధర్నా చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తిరువూరు కాంగ్రెస్ పార్టీ రాజవ్ భవన్ లో- మాజీ ఉప ప్రధాని ఇందిరా గాంధీ-41.వ వర్ధంతి-సర్దార్ వల్లభాయ్ పటేల్ -150.వ జయంతి కార్యక్రమాలను ఘనముగా నిర్వహించిన తిరువూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు!



నివాస్ న్యూస్:సెప్టెంబర్,1 విసన్నపేట ప్రతినిధి మెహర్ బాబా తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్లో మాజీ ఉప ప్రధానమంత్రి,హెూం మంత్రి రాజనీతిజ్ఞుడు,న్యాయ కోవిదుడు, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150.వ జయంతిని,అదేవిధంగా ఉక్కు మహిళ,భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ 41- వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, ఈ సందర్భంగా వారు ఈ దేశానికి చేసిన సేవలను గూర్చి కొనియాడినారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాష్ రావు,ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీ దాస్,బి.సి.సెల్ రాష్ట్ర నాయకులు గంజా కృష్ణమోహన్, ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తగుండ్ల గోపాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కడియాల నాగేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ బి సి.సెల్ అధ్యక్షులు జీడిమల్ల వెంకటేశ్వరరావు,తిరువూరు మండల బి.సి.సెల్ అధ్యక్షులు పర్వతం రామారావు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇజ్జాడ జగన్నాథం,కుంచం చంద్రావు, గంధం శ్రీనివాసరావు,కేఎల్ రావు, చావల రంగయ్య, పగుట్ల చంద్రయ్య,ఇమ్మనేని శ్రీనివాసరావు, షేక్ అజారుద్దీన్ గరికపాటి నరసింహారావు,గుర్రం నరసింహారావు,కుంచం దినేష్, యద్దనపూడి రాములు తదితరులు పాల్గొనినారు.

# టిడిపి యువ నాయకుడు- నిత్య అభయ సహా యాకుడు -ఎన్ఆర్ఐ-వల్లభనేని గిరిబాబు జన్మదిన వేడుకలు

నివాస్ న్యూస్ : సెప్టెంబర్,1 విస్సన్నపేట ప్రతినిధి మెహర్ బాబా విస్సన్నపేటలోని కాకతీయ కమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా టీడీపీ యువ నాయకులు ప్రముఖ ఎన్నారై కలగర లక్ష్మీపురం గ్రామానికి చెందిన వల్లభనేని గిరిబాబు జన్మదిన వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ల ఈ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న - ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్,ఏపీ ఆర్గానిక్ చైర్మన్ శావల దేవదత్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి ఆశిష్ లాల్, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి టీడీపీ ముఖ్య నేతలు,గిరిబాబు,ఆశిష్ లాల్ తో కలిసి ప్రారంభించిన - ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ జవహర్ కి,గిరిబాబుకి భారీ గజమాల వేసి స్వాగతం పలికిన టీడీపీ నేతలు, బారీ కేక్ ను కుటుంబ సభ్యులు,టీడీపీ నేతల మధ్య కట్ చేసిన యువ నేత గిరిబాబు, ఈ సందర్భంగా యువ నేత గిరిబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జవహర్,దేవదత్, ఆశిష్ లాల్,టీడీపీ నేతలు తనయుడగు జన్మదిన కేకును తినిపించిన తల్లిదండ్రులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు చెరుకూరి రాజేశ్వరరావు,రేగళ్ల వీరా రెడ్డి,అలవాల రమేష్ రెడ్డి,నెక్కలపు వెంకటేశ్వరరావు(బద్దె)





కూటమి నాయకులు వచ్చిన యువ నాయకుడు వల్లభనేని గిరి అభిమానులు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు.

# ఇందిరమ్మ ప్రాణ త్యాగాలు వృథా పోలేదు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి



నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. 1966లో ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన నాటికి దేశంలో ఆర్థిక మాంద్యం, పారిశ్రామిక ఉత్పత్తుల పతనం, ఎగుమతులు తగ్గడం, ఆహారధాన్యాల సంక్షోభం ఏర్పడ్డాయనీ, వీటితో పాటు బడ్జెట్ డెఫిసిట్ పెరగడం, విదేశీ ఆర్థిక సాయంపై ఎక్కువగా ఆధారపడటం వంటివే గాక 1962, 1965నాటి యుద్ధాలు, పాకిస్థాన్%-% చైనా కూటమి ఏర్పాటులో సైన్యంపై ఖర్చు పెంచడం వంటివీ జరిగాయన్నారు. వర్షాలు లేక కరువు ఏర్పడిందనీ ధరలు పెరిగాయనీ పాలనా ఖర్చులు తగ్గించుకోవడం వీలుపడలేదనీ అయినా, యుద్ధ ప్రాతిపదికన ఆహార ధాన్యాలు సేకరించి, ప్రజలకు పంచి, వారి ప్రాణాలు కాపాడగలిగారన్నారు. ఇందిరాగాంధీ ధైర్య సాహసాలు మరే నాయకురాలు కనిపించవని 'నా దేశం గొప్పది' అనే గర్వం ఆమెలో ప్రస్ఫుటంగా కనపడేదని భారత్ ఎదగబోయే స్థాయిని అంచనా వేసుకుని ఉప్పొంగిపోయేవారన్నారు. అందుకే దేశ ప్రాధాన్యాలు, దేశ గౌరవం కాపాడ్డంలో ఇందిర రాజీపడేవారు కాదనీ కొనియాడారు. బాడీగార్డ్స్ చేతుల్లో 1984 అక్టోబర్ 31న ఇందిర అస్తమించారనీ దేశం గొప్ప నాయకురాలిని కోల్పోయిందనీ బడుగు, మైనార్టీ ప్రజలంతా తమ 'అమ్మ'ను కోల్పోయినట్లుగా బాధపడ్డారనీ దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన ఇందిర చిరస్మరణీయురాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడిజగన్, పూనెం శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీగౌస్ పాషా, మాజీ సర్పంచ్ తాటి పద్మ, భూక్యా పద్మ, బానోత్ బలరాం నాయక్, బండ వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ మహేష్, మైనార్టీ నాయకులు ఎండీ అఫ్సర్ ఖాన్, షేక్ మతిన్, షేక్ మహబూబ్, దళిత హక్కుల నాయకులు అంతడపుల కృష్ణ, దంసలపూడి శివ, ఉబ్బన రాజు, బహుజన రాజ్యాధికార సాధన నాయకులు ఐకి సత్యనారాయణ, ఏనుగుల వెంగళరావు, గుండ్ల రవి, కొంపెల్లి వీరయ్య, ఆదివాసీ నాయకులు కుంజా సూరిబాబు, చింత రమేష్, తాటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు బిగ్ షాక్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

అక్టోబర్ 31 లఏపీ లిక్కర్ స్కాం కేసులో నిందితులకు భారీ షాక్ తగిలింది. సిట్ దాఖలు చేసిన పిటిషన్పై శుక్రవారం విచారణ జరిపిన విజయవాడ ఏసీబీ కోర్టు నిందితుల ఆస్తుల అటాచ్మెంట్కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ స్కాంలో 48 మందిపై కేసులు నమోదవగా.. ఇప్పటి వరకు 16 మంది అరెస్ట్ అయ్యారు. కడప ఎంపీ అవినాశ్ రెడ్డితో పాటు వైసీపీ నేతలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి సహా పలువురు నిందితులు పస్తుతం రిమాండ్లో ఉన్నారు.



# గంజాయి అక్రమ రవాణాపై అన్నమయ్య పోలీసుల ఉక్కుపాదం!

**అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

దాదాపు రూ. 6,30,000/- విలువైన 21 కేజీల 815 గ్రాముల గంజాయి స్వాధీనం. (1కేజీ దాదాపు 30,000) రెండు మోటార్ సైకిళ్లు, మూడు సెల్ ఫోన్లు, (విలువ దాదాపు రూ. 2,00,000/-) ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్. మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ . రాయచోటి, అక్టోబర్ 31:మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు రూ. 6,30,000/- విలువ చేసే 21 కేజీల 815 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నాము. ప్రధానంగా ఈ కేసులో జాఫర్ అలీ తో కలిపి మొత్తం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రెండు మోటార్ సైకిళ్లు మరియు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నాము. వీరి లో ఇద్దరు పై ఒక్కరి మీద రెండు కేసులు ఇంకొకరు పై మూడు గంజాయి కేసులు ఉన్నవి.మదనపల్లి తాలూకా P.S. Cr.No.284/2025 U/Sec.20(b)(ii)(B), 20(b)(ii)(C) of the Narcotic Drugs and Psychotropic Substances Act, 1985 కింద కేసు నమోదు చేయబడింది. ఈ అక్రమ రవాణాలో భాగస్వామి అయిన నాల్గవ వ్యక్తి, పోలీసుల కన్నుగప్పి పారిపోయాడు. పట్టుబడిన నిందితులు ఓ ముఖ్య వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, మదనపల్లె పరిసర ప్రాంతాల్లోని కొందరు వ్యక్తులకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కేసులో మిగిలిన ముద్దాయిలను త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ గారు తెలిపారు. అన్నమయ్య జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో, గత వారం రోజులుగా మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు విస్తృత ఆపరేషన్ నిర్వహించారు. మదనపల్లి II టౌన్, వన్ టౌన్, మరియు పి.టి.ఎం. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి విక్రయిస్తున్న మరో ఏడుగురు నిందితులను అరెస్టు చేశాము. గడిచిన వారం రోజుల్లో మొత్తం 10 మంది నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నాము. గత వారం రోజుల్లో 27 కిలోలు 815 గ్రాములు (దాదాపు రూ. 8,10,000/- విలువ) 5 మోటార్ సైకిళు /స్కూటర్లు (దాదాపు రూ. 4,00,000/- విలువ), 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాము. అరెస్టు చేసిన 10 మందిలో ఒకరు అంతర్రాష్ట్ర సరఫరాదారు,



ముగ్గురు ప్రధాన ముఠా నాయకులు (కింగ్‌పిన్లు) మరియు ఆరుగురు చిల్లర విక్రేతలు (పేడ్లర్లు) ఉన్నారు. గంజాయి సేవనం అలవాటు చేసుకున్న 20 మంది విద్యార్థులు, యువకులను వారి సత్ప్రవర్తన మరియు మార్పు కోసం చిత్తూరులోని పునరావాస కేంద్రం (రిహాబిలిటేషన్ సెంటర్)కు తరలించాము. గంజాయికి సంబంధించిన సోదాలు మరియు అరెస్టులు ఇంకా కొనసాగుతున్నాయి. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అణచివేసేందుకు, యువత భవిష్యత్తును రక్షించేందుకు అన్నమయ్య పోలీసులు కట్టుబడి ఉన్నారన్నారు. గంజాయి గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం వాళ్ళని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిందితులను అరెస్ట్ చేయడంలో కీలుక పాత్ర పోషించిన మదనపల్లి డిఎస్పీ ఎస్ మహేంద్ర, తాలూకా సిఐ కళా వెంకటరమణ, ఎస్ఐ లు, అన్సర్, రహీం , దిలీప్, పోలీసు సిబ్బంది. వెంకటేష్, పురుషోత్తం, చక్రి, రమణ, సురేష్, భద్ర, లక్ష్మీనారాయణ, రవి నాయక్ లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**




పేరు:సర్ధార్ వల్లభాయ్ పటేల్.

తండ్రి పేరు:జవేరిభాయ్ పటేల్.

తల్లి పేరు:శ్రీమతి లాద్ బాయ్.

పుట్టిన తేది : 31-10-1875.

పుట్టిన ప్రదేశం : గుజరాత్ రాష్ట్రంలోని నదియాద్ అనే గ్రామంలో జన్మించాడు.

చదివిన ప్రదేశం: నదియాద్.

చదువు: ప్లీడరు.

గొప్పదనం: దేశంలో 300 చిన్నవీ, పెద్దవీ, స్వరాజ్యాలు ఉండేవి. వీటిని భారతదేశంలో విలీనం చేయటానికి పటేల్ ఎంతో కృషి చేశారు. అలాగే హైద్రాబాద్ ను కూడా దీని క్రిందకు తెచ్చారు. 1948లో హైద్రాబాద్ భారత రాజ్యంగంలో అంతర్భాగం అయ్యింది.

స్వర్గస్తుడైన తేది:15-12-1950.

వల్లభాయ్ పటేల్ 1875, అక్టోబరు 31న గుజరాత్ రాష్ట్రంలోని నదియాద్ అనే గ్రామంలో జన్మించాడు. తండ్రి జవేరిభాయ్ పటేల్ వ్యసాయం చేసేవాడు. తల్లి లాద్ బాయ్. వారికి ఆరుగురు సంతానంలో పటేల్ నాల్గవవాడు. వారిది సంపన్న కుటుంబం కాకపోవటం వల్ల పిల్లల్ని చదివించటం చాలా కష్టంగా వుండేది. అయినా వల్లభాయ్ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో స్కూల్ చదువు వరకు చదవగలిగాడు. స్కూలులో చదువుతున్నప్పుడు పుస్తకాలు కొనుక్కొనే స్తొమత లేకపోవటం వలన స్నేహితుల పుస్తకాలు తీసుకొని వాటిని బట్టి పట్టేవాడు.

ఒకసారి ఉపాధ్యాయుడు నీ పుస్తకం ఏది?" అని అడిగినప్పుడు, ఎంతో ధైర్యంతో "నాకు పుస్తకాలు కొనుక్కొనే స్తోమత లేదు కాబట్టి నోట్సు మాత్రమే రాస్తున్నాను. కానీ టెక్స్ట్ పుస్తకాల్లో ఇంత వరకు జరిగిన పాఠాలు అన్ని నాకు అక్షరం తప్పకుండా గుర్తున్నాయి అని చెప్పాడు. ఆ సమాధానం విన్న ఉపాధ్యాయుడు ఆశ్చర్యపోయి "ఏదీ ఆహార నియమాలు పాఠం చెప్పు చూద్దాం" అని అడిగాడు. అంతే పటేల్ అక్షరం పొల్లు పోకుండా పాఠాన్ని గడగడా అప్పగించేశాడు. అది విని ఉపాధ్యాయుడు ఆశ్చర్యపోయాడు. మెట్రిక్యులేషన్ తరువాత, కాలేజీ చదువులకు స్తోమతలేకపోవటం వల్ల ప్లీడరు పరీక్ష రాసి ఉత్తీర్ణుడయ్యి, గోధ్రా అనే చిన్న పట్టణంలో ప్రాక్టీసు ప్రారంబించాడు. ప్రారంభించిన కొద్దిరోజులకే పటేల్ ప్రతిభను అందరూ గుర్తించసాగారు. అతను పట్టిన కేసులు ఓడిపోవటం అంటూ ఎప్పుడూ జరగలేదు. చివరకు ఆంగ్లేయులైన జడ్జీలు కూడా అతని వాదనను విని ముచ్చట పడేవారు.

ఇంగ్లాండులో బారిష్టరు పరీక్ష చదివేనిమిత్తం తనకు ప్రయాణంలో సహాయం చేయమని అర్ధిస్తూ వల్లభాయ్ పటేల్ ఒక ట్రావెల్ ఏజన్సీకి లేఖ రాశాడు. అది చదివిన ఏజన్సీవారు వెంటనే సహాయం చేయటానికి అంగీకరించి లేఖరాశారు. 1913లో బారిష్టరు పరీక్షలో ఉత్తీర్ణుడై భారతదేశం తిరిగి వచ్చి తన ప్రాక్టీసును మరింత వృద్ధి చేసుకున్నాడు. ఆ సమయంలో బొంబాయి చీఫ్ జస్టిస్, సర్ బాసిన్ స్కాట్ పటేల్ ని ప్రభుత్వ సర్వీసులో చేరమని ఆహ్వానించాడు. అయితే దేశాభిమానం మెండుగాగల పటేల్ ఆ ఉద్యోగాన్ని తిరస్కరించి క్రిమినల్ లాయరుగా పేరు ప్రఖ్యాతలు పొందసాగాడు.

1917లో మొదటిసారిగా పటేల్ కు గాంధీలోని నిర్మలత్వం, నిరాడంబరత్వం, స్వార్ధరహిత ప్రేమ, దేశాభిమానం పటేల్ ను విశేషంగా ఆకర్షించాయి. భారతదేశంలో వ్యాపారం చేయటానికి వచ్చి, విభజించిపాలిస్తున్న ఆంగ్లేయులను తరిమి కొట్టాలనే ధృఢ నిశ్చయం ఆక్షణంలోనే తీసుకున్నాడు. ప్రజలలోకి చొచ్చుకొనిపోయి, వారి అవసరాలను తీర్చి, సహాయ సహకారాలు అందజేసి, వారిసహాయంతోనే విదేశీయుల్ని వెళ్ళగొట్టవచ్చుననే అభిప్రాయం కలిగి అహమ్మదాబాదు మున్సిపల్ ఎన్నికలలో పోటీచేసి సభ్యుడిగా ఎన్నికయ్యాడు. అనంతరం అధ్యక్షుడిగా నియమితుడయ్యాడు.

పటేల్ అధ్యక్షుడిగా నిర్వహణా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన చేసిన సేవల వర్ణనాతీతం. నగరంలో ప్లేగు వ్యాధి విపరీతంగా వ్యాపించటం జరిగింది అప్పుడు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలూ వ్యాపారసంస్థలూ అన్నీ మూసేసి ప్రజలు భయభ్రాంతులై ఉన్న సమయంలో పటేల్ ఆరోగ్య అధికారులతో నగరంలోని ప్రతి మారుమూల ప్రాంతంలోనూ తిరిగి ఒక్కరినీ వదలకుండా అందరికీ వైద్యం అందించాడు. రోగుల దగ్గర నిర్విరామంగా గడపటం వలన ఆయనకు కూడా దురదృష్టవశాత్తు ఆ వ్యాధి సోకింది. కొద్ది రోజుల్లోనే ఆయనకు వ్యాధి తగ్గింది. ప్లేగు వ్యాప్తి చెందినప్పుడే కాకుండా, వరదల్లోనూ, కరువుకాటకాల్లోనూ ప్రజలకు అండగానిలిచి వారి అభిమానం చూరగొన్నాడు.

గాంధీజీతో పాటు అనేక సత్యాగ్రహాలు చేసి సహాయ నిరాకరణోధ్యమాలు నిర్వహించి కారాగారాలు అనుభవించి బ్రిటీషు వారి గుండెల్లో గుబులు కలిగించాడు పటేల్. సర్ధార్ వల్లభాయ్ పటేల్ ఉధ్యమంలోనూ పాల్గొన్నాడు. స్వతంత్ర భారతదేశంలోని కేంద్ర ప్రభుత్వంలో హెం మంత్రిగా వీరు చేరారు. అప్పుడు దేశంలో 300చిన్నవీ, పెద్దవీ, స్వదేశంలో ఉండేవి. వీటిని స్వదేశ రాజులు పరిపాలించేవారు. వీటన్నిటినీ భారతదేశంలో విలీనం చేయటం ఎంతో కష్టం. అయినా సర్ధార్ పటేల్ వీటన్నిటిని ఒకే జెండా కిందకు తెచ్చారు. హైద్రాబాద్ ను కూడా దాని క్రిందకు తెచ్చారు. ఇలా 1948లో హైద్రాబాద్ భారత రాజ్యంలో అంతర్భాగం అయ్యింది. సర్ధార్ వల్లభయ్ పటేల్ 1950 డిసెంబరు 15న స్వర్గస్తుడయ్యారు..!!

# బయటపడ్డ రూ. 60 లక్షల కోట్ల బంగారు నిధి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**


భారతదేశానికి జాక్‌పాట్.. బంగారు కేవలం లోహం కాదు, సంపదకు, భద్రతకు, ముఖ్యంగా భారతీయుల సాంస్కృతిక జీవితానికి ప్రతీక. మన దేశంలో బంగారానికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు.అయితే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న బంగారు నిల్వల విషయంలో మనం ఇంకా వెనుకబడి ఉన్నాం. కానీ, ఇప్పుడు వెలుగులోకి వస్తున్న ఒక అద్భుతమైన అవకాశం మన దేశానికి జాక్‌పాట్ లాంటిదని నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా భూమిలో దాదాపు 2,44,000 మెట్రిక్ టన్నుల బంగారం ఉన్నట్లు అంచనా. అయితే, ఇప్పటివరకు 1,87,000 మెట్రిక్ టన్నుల బంగారం మాత్రమే తవ్వబడింది. అంటే, ఇంకా 57,000 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి భూగర్భంలో నిద్రాణమై ఉంది! ఈ లెక్కల్లోనే ఉంది భారత్‌కు కలిగే అదృష్టం. అత్యధిక కనుగొనబడని నిల్వలు ఎక్కడున్నాయి? ప్రపంచంలోనే అత్యధికంగా, ఇంకా తవ్వకానికి నోచుకోని బంగారు నిల్వలు ఉన్న దేశాల జాబితాలో అగ్రస్థానం సంపాదించుకున్న దేశాలు ఇవే: ఆస్ట్రేలియా కనుగొనబడని బంగారు నిల్వల పరంగా ఆస్ట్రేలియా ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. ఇక్కడి భూగర్భంలో దాదాపు 12,000 మెట్రిక్ టన్నుల బంగారం ఉందని అంచనా. దీని ప్రస్తుత విలువ సుమారు $720 బిలియన్లు (?60 లక్షల కోట్లు). రష్యా రష్యాలోనూ ఆస్ట్రేలియాకు సమానంగా దాదాపు 12,000 మెట్రిక్ టన్నుల భారీ బంగారు నిల్వలు భూగర్భంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇండోనేషియా : ఈ జాబితాలో ఇండోనేషియా మూడవ స్థానంలో ఉంది, ఇక్కడ సుమారు 3,600 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయని అంచనా. భారత్‌కు 'జాక్‌పాట్' ఎందుకు? భూగర్భంలో భారీ నిల్వలు ఉన్న ఈ మూడు దేశాలు భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారతాయి. ప్రపంచ



ఆర్థిక వ్యవస్థపై తమ ఆధిపత్యాన్ని మరింత పెంచుకుంటాయి. అయితే, భారత్‌కు ఇక్కడే ఒక శుభవార్త ఉంది. బంగారు నిల్వలు పుష్కలంగా ఉన్న ఆస్ట్రేలియా, రష్యా, ఇండోనేషియా మూడు దేశాలు కూడా భారతదేశానికి స్నేహపూర్వక దేశాలు. ఈ బలమైన దౌత్య సంబంధాల కారణంగా, భారత్ ఈ దేశాల నుండి తక్కువ ధరలకు లేదా రాయితీ పన్ను రేట్లతో బంగారాన్ని దిగుమతి చేసుకునే అవకాశం ఉంది. ఇది దేశీయంగా బంగారు ధరల స్థిరత్వానికి, సరఫరాకు తోడ్పడి, భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రయోజనాన్ని చేకూరుస్తుందని ఆర్థిక నిపుణులు విశ్వసిస్తున్నారు. భారతీయ బంగారం ప్రియులకు, ఇది నిజంగా ఒక సంతోషకరమైన అంశంగా చెప్పవచ్చు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31 రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి కేటాయించిన తెలంగాణకు చెందిన 58 మంది క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగులను తిరిగి సొంత రాష్ట్రానికి పంపించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. అవగాహన లోపం, కారుణ్య నియామకం వంటి కారణాలతో ఏపీలో మిగిలిపోయిన వీరు, దాదాపు 11 ఏళ్లుగా సొంత రాష్ట్రానికి వెళ్లేందుకు ఎదురుచూస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం విధించిన షరతులకు అంగీకరించిన వారికి మాత్రమే ఈ అవకాశం కల్పించారు.




# పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ, 2కె రన్

**సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువతీ యువకులు ముందుకు సాగాలి**

**సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు**

**జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్**

మహబూబాబాద్, (అక్టోబర్ 31) నివాస్ న్యూస్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి పురస్కరించుకుని మహబూబాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ, 2కె రన్ ను "జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, లు జెండా ఊపి రన్ ప్రారంభించారు. రన్ ఫర్ యూనిటీ 2కె, 25, కార్యక్రమం నెహ్రూ సెంటర్, జనరల్ హాస్పిటల్, మీదుగా ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగిన ఈ రన్ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, డీఎస్పీలు, పోలీస్ యంత్రాంగం, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానిక యువతీ, యువకులు, వాకర్స్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ స్టేడియం వరకు పరుగును కొనసాగించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగిన ర్యాలీలో పాల్గొన్న వారందరితో కలిసి ప్రముఖులు ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువతి, యువకులు, ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండి ప్రయాణిస్తే మెరుగైన సమాజ నిర్మాణం కోసం మరింత కృషి చేసినట్లు అవుతుందని ఆయన ఐడియాలజీ, యూనిటీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంమని తెలుపుతూ, మెరుగైన సమాజం కోసం ఆయన చూపిన మార్గాన్ని ఐకమత్యంతో అనుసరించాలని సూచించారు, జిల్లా వ్యాప్తంగా అమర వీరుల సంస్కరణ వారోత్సవాలు వివిధ కార్యక్రమాల ద్వారా జరుపుకొని వారి యొక్క త్యాగాలను గుర్తుకు చేసుకున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐడియాలజీ ప్రకారం జిల్లాలో ఎలాంటి విపత్కర పరిస్థితిలో నైనా ధైర్యంగా జిల్లా కలెక్టర్ యంత్రాంగం ఎదుర్కొని సమస్యలను అధిగమించి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, అందులో భాగంగానే గతంలో వరదలు వచ్చిన సమయంలో



యూరియా పంపిణీలో చేసిన కృషి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం జిల్లా యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికతో రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఇలా ముందుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు తిరుపతిరావు, శ్రీనివాసరావు, విజయ ప్రతాప్, మోహన్, సిఐలు మహేందర్ రెడ్డి, సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నేత సామినేని రామారావు దారుణ హత్య

హైదరాబాద్ బ్యూరో : సిపిఎం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి సామినేని రామారావు (73)ను గుర్తు తెలియని వ్యక్తులు అత్యంత కిరాతకంగా కత్తులతో పొడిచి హత్య చేశారు. రామారావు కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%'ా% ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు సామినేని రామారావు శుక్రవారం ఉదయం ఐదు గంటల సమయంలో నిద్ర లేచి, కాలకృత్యాలు పూర్తి చేసుకొని ఇంటి ముందు కొద్దిసేపు వాకింగ్ చేశారు. ఆ తర్వాత తన ఇంటి ఆవరణలోనే ఉన్న కొట్టంలో కోళ్లను విడిచి పెట్టేందుకు వెళ్లారు. ఆ సమయంలో ఆగంతకులు వెనుక నుంచి రామారావును కత్తులతో పొడిచారు. పొట్టపై పొడవడంతో పేగులు బయటకు వచ్చాయి. శరీరంపై సుమారు పది కత్తిపోట్లు ఉన్నాయి. హత్య సమయంలో రామారావుకు, హంతకులకు మధ్య జరిగిన పెనుగులాటలో హంతకుల్లోని ఒకరి షర్టు చిరిగి రామారావు చేతిలో ఉంది. ఆయన కేకలు వేయడంతో ఇంటి ముందు ఉన్న హొటల్ యజమాని అక్కడికి వచ్చేలోపే హంతకులు పరారయ్యారు. రామారావు రక్తపు మడుగులో పడి ఉండడాన్ని చూసి ఆయన భార్య స్వరాజ్యాన్ని స్థానికులు నిద్ర లేపి విషయం చెప్పారు. ఆమె వచ్చి చూడగా అప్పటికే రామారావు మృతి చెంది ఉన్నారు.



# టీడీపీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు సమావేశం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

వారంలో ఒకరోజంతా పార్టీ ఆఫీస్‌లో ఉండాలని నిర్ణయం తిరువూరు వివాదాన్ని క్రమశిక్షణ కమిటీకి అప్పగింత ఎంపీ చిన్ని, ఎం.ఎల్.ఎ కొలికపూడిని పిలిచి మాట్లాడి.. ఇద్దరి అభిప్రాయాలు తెలుసుకోవాలన్న చంద్రబాబు లండన్ నుంచి వచ్చాక ఇద్దరితో మాట్లాడుతా–సీఎం

# వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకుల ఎంపిక




**రామగుండం నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

రామగుండం–3 ఏరియా జీఎం సుధాకరరావు ఆదేశాల మేరకు, సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి వివిధ వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకుల ఎంపిక కోసం గురువారం సేవా భవన్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్ఓటు జీఎం రామ్మోహన్, ఐఈ డీజీఎం మురళికృష్ణ, ఫైనాన్స్ డిజిఎం సురేఖ, పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ రాజేశం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల మహిళలు 31 మంది హాజరయ్యారు. అనుభవం, నైపుణ్యం, అర్హతల ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు.

# నా కోరిక తీర్చు!

## ఇద్దరు మహిళా లెక్చరర్ల లైంగిక వేధింపులు తట్టుకోలేక డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య



**విశాఖ జిల్లా న్యూస్ అక్టోబర్ 31**

విశాఖపట్నం ఏంవీపీ కాలనీలోని సమత కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న సాయి తేజ(21) అనే విద్యార్థి ఆత్మహత్య కాలేజీలోని ఇద్దరు మహిళా లెక్చరర్లు అసభ్యకర మెసేజ్‌లు, వీడియోలు పంపించి లైంగికంగా వేధించారని.. వారి వేధింపులు తట్టుకోలేక సాయితేజ ఆత్మహత్య చేసుకున్నాడని కాలేజీ వద్ద ఆందోళనకు దిగిన తోటి విద్యార్థులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.

## 'వారికి' ప్రభుత్వమే పునరావాసం కల్పించాలి

అమరావతి : గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, రాయపూడి గ్రామానికి చెందిన నెల్లూరి శేషగిరమ్మ, ఆమె మనవరాలు శ్యామలకు రాష్ట్ర ప్రభుత్వమే పునరావాసం కల్పించాలని హైకోర్టు ఆదేశించింది. శేషగిరమ్మ మనవరాలు శ్యామల మానసిక వైకల్యంతో బాధపడుతున్నందున జీవించి ఉన్నంతకాలం ఆమె బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలంది. శేషగిరమ్మ కుటుంబ సభ్యుల నుంచి సిఆర్‌డిఎ తీసుకున్న భూమిలో ఉన్న బోర్ల ద్వారా ఆ కుటుంబం ఆదాయం పొందుతుందని గుర్తు చేసింది. భూమికి బదులు మరోచోట భూమి ఇస్తే సరిపోదని చెప్పింది. వారికి ఆదాయాన్ని చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పింది.


# హైదరాబాద్ షేక్‌పేట్‌లో కేటీఆర్ ఎన్నికల ప్రచారం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

జూబ్లీహిల్స్‌లో బి ఆర్ ఎస్ గెలుపు పక్కా మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి–కేటీఆర్ కేసీఆర్ చావునోట్లో తలపెట్టి రాష్ట్రం తెచ్చారు కేసీఆర్ వచ్చాకే కరెంట్ సమస్య పరిష్కారమైంది–కేటీఆం హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు నిర్మించాం–కేటీఆర్ అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసంచేశారు–కేటీఆర్ కేసీఆర్ పథకాలను కొనసాగించే తెలివి వీళ్లకు లేదు హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టించాం కాంగ్రెస్ వచ్చాక ఒక్క ఇల్లు కట్టారా–కేటీఆర్ ఇళ్లను కూలగొట్టడమే ఇందిరమ్మ రాజ్యమా పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేసింది–కేటీఆర్ పేదల శాపాలు కాంగ్రెస్‌కు ఉరితాడులా చుట్టుకుంటాయి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నాశనం చేశారు–కేటీఆర్ తెలంగాణ నుంచి పరిశ్రమలు పారిపోతున్నాయి–కేటీఆర్

# ఏపీలో భిక్షాటన నిషేధం జీవో జారీ చేసిన ప్రభుత్వం



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

ACTs - STATE - The Andhra Pradesh Prevention of Begging (Amendment) Act, 2025 - Publication Ordered as Andhra Pradesh Act No. 23 of 2025.

LAW (I) DEPARTMENT

G.O.MS.No. 58 Dated: 27-10-2025

ORDER:

The Andhra Pradesh Prevention of Begging (Amendment) Act, 2025 will be published in the Andhra Pradesh Gazette in English, Telugu and Urdu Languages as Andhra Pradesh Act No. 23 of 2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

GOTTAPU PRATIBHA DEVI,
Secretary to Government,
Legal and Legislative Affairs &Justice,
Law Department.

APPENDIX

The following Act of the Andhra Pradesh Legislature which was assented by the Governor of Andhra Pradesh on the 15th October, 2025 and the said assent is hereby first published on the 27th October, 2025 in the Andhra Pradesh Gazette for general information:-

(Here enter the Act enclosed)
The Andhra Pradesh Prevention of Begging (Amendment) Act, 2025.

To
The Commissioner of Printing,
A.P. Legislative Assembly Printing Press, Amaravati.
The Director of translations, A.P.,
The Social Welfare Department.
The Secretary-General to Legislature, A.P. Legislative (Assembly) Department, Velagapudi, Amaravati.
The Secretary to Governor, Raj Bhavan, Vijayawada.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో భిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు 'భిక్షాటన నివారణ (సవరణ) చట్టం– 2025' అధికారికంగా ప్రచురితమైంది. ఈ చట్టం అమలుతో ఇకపై ఏపీలో ఎక్కడ భిక్షాటన చేసినా.. తీవ్రమైన నేరంగా పరిగణించనున్నారు. ఈ నెల 15న చట్టానికి గవర్నర్ ఆమోదముద్ర వేయగా.. 27న ఏపీ గెజిట్‌లో చట్టం ప్రచురితమైంది. లా డిపార్ట్‌మెంట్ సెక్రటరీ గొట్టాపు ప్రతిభా దేవి సంతకంతో జీవో ఎంఎస్ నం.58 విడుదల చేశారు. ఈ చట్టాన్ని సంక్షేమ, పోలీసు శాఖ సమన్వయంతో అమలు చేయనున్నాయి. రాష్ట్రంలో పెరుగుతున్న భిక్షాటన మాఫియా, వ్యవస్థీకృత భిక్షాటనను పూర్తిగా నిర్మూలించడం, నిరుపేదలకు పునరావాసం కల్పించాలన్న లక్ష్యంతో చట్టాన్ని తీసుకొచ్చారు

# రూ.5 వేలు ఇవ్వలేదని తల్లి మీద కోపంతో యువకుడి ఆత్మహత్య



**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మీనాజీపేట గ్రామంలో మద్యానికి బానిసయ్యి, తాగేందుకు రూ.5000 ఇవ్వాలని తల్లితో గొడవకు దిగిన నాగరాజు అనే యువకుడు డబ్బులు ఇవ్వకపోవడంతో తల్లిపై దాడి చేసి, అనంతరం మనస్తాపంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న నాగరాజు

# అనాధాశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ

## మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ కుమారి ఆంగోతు బిందు





మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 31(నివాస్ న్యూస్) మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ రామచంద్రపురం కాలనీలోని అనాధాశ్రమంలో పిల్లలకు అన్నదానం, నిత్యవసర సరుకులతో పాటు, దుప్పట్లు పంపిణీ చేసిన మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ కుమారి ఆంగోతు బిందు, మరియు మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఐలి నరహరి గౌడ్ బోడ శ్రీను నాయక్,గుగులోత్ నెహ్రూ నాయక్, బాదే నాగన్న, అల్లూరి కిషోర్ వర్మ, గుండెబోయిన సూరయ్య యాదవ్ , అర్జున్ చౌహన్, జంగం రవి, రాయల్ యూత్ డోర్నకల్ ఐక్యరాజ్, వినయ్, ఉదయ్ కుమార్ ,నందు,శంకర్,బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టంపై కేంద్రానికి ఏపీ సర్కార్ నివేదిక



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 31 17 శాఖల్లో రూ.5,244 కోట్లు నష్టం వచ్చిందని నివేదిక తక్షణమే సాయం అందించాలని కోరిన ఏపీ ప్రభుత్వం పరిశీలనకు కేంద్ర బృందాలను పంపాలని కోరిన ప్రభుత్వం ఏపీలోని 1,434 గ్రామాలు,48 పట్టణాలపై తుఫాన్ ప్రభావం 161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని నివేదిక 4,794 కి.మీ.మేర రోడ్లు దెబ్బతిన్నాయని ఏపీ నివేదిక 1.38 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని రూ.829 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్న సర్కార్ ఉద్యానవన పంటలకు రూ.40 కోట్ల నష్టం ఆక్వారంగంలో రూ.514 కోట్ల నష్టం విద్యుత్‌శాఖకు రూ.19 కోట్ల నష్టం నీటిపారుదలశాఖకు రూ.234 కోట్ల నష్టం 23 జిల్లాల పరిధిలోని 3,045 ఇళ్లు ధ్వంసమయ్యాయి–ఏపీ

# ఏపీ ముఖ్యమంత్రి టిడిపి కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 31 ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నేతలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దివ్యాంగులు, ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యూట్రిఫుల్ సెంటర్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# యువతిని ప్రేమించిన మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి



**కోస్గి మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

డ్రైవర్ తల్లిదండ్రులు ఇష్టం లేని పెళ్లి చేయడంతో మూడు రోజులకే నవ వధువు ఆత్మహత్య నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి డ్రైవర్‌గా పనిచేస్తున్న శ్రీశైలం(సూరి) అనే యువకుడిని ప్రేమించిన శ్రీలత(21) అనే యువతి ప్రేమ వివాహం 3 నెలల క్రితం యువతి ఇంట్లో తెలియడంతో, వారు పెళ్లి కుదరదు అనడంతో అప్పుడే పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ శ్రీలత తర్వాత పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా, తనకు శ్రీలతను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని తేల్చి చెప్పిన ప్రియుడు శ్రీశైలం మూడు రోజుల క్రితం శ్రీలతకు వేరే యువకుడితో వివాహం జరిపించిన తల్లిదండ్రులు ప్రియుడు మోసం చేశాడని పెళ్లయిన మూడు రోజులకు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన శ్రీలత సూరి మోసం

చేసినందుకే శ్రీలత చనిపోయిందని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, అది తమ పరిధిలోకి రాదని ఫిర్యాదు స్వీకరించని కోస్గి పోలీసులు అధికార కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి అండతోనే పోలీసులు సూరిపై కేసు నమోదు చేయలేదని ఆరోపిస్తున్న శ్రీలత తల్లిదండ్రులు

# హార్ట్ ఎటాక్ ను నివారించే మందుకు ఎఫ్ డి ఏ అనుమతి

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31హార్ట్ ఎటాక్, స్ట్రోక్ ప్రమాదాన్ని నివారించే Rybelsus మందుకు అమెరికన్ ఎఫ్ డి ఏ ఆమోదం తెలిపింది. ఇది నోటితో తీసుకునే తొలి జి.ఎల్.పి–1ఔషధంకావడం గమనార్హం. ప్రస్తుతం టైప్–2 డయాబెటిస్ రోగులు Rybelsusను వాడుతుండగా తాజాగా హృద్రోగులకూవిస్తరించారు.రక్తంలో చక్కెర స్థాయిలు,ఆకలిని అదుపులో ఉంచడంతో పాటు గుండెపోటుకు ప్రధాన కారణాలైన రక్తనాళాల వాపు (ఆర్టీరియల్ ఇన్ఫ్లమేషన్), ఆక్సిడేటివ్ స్ట్రెస్ను ఇది తగ్గిస్తుంది.



# వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్/ అవుట్సోర్సింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



GOVERNMENT OF ANDHRA PRADESH
HEALTH, MEDICAL & FAMILY WELFARE DEPARTMENT
ANDHRA PRADESH MEDICAL SERVICES RECRUITMENT BOARD

NOTIFICATION NO. 14 OF 2025, Dated:29.10.2025

Applications are invited from eligible candidates for recruitment to various posts in the AYUSH Department in the State of Andhra Pradesh under the control of the National AYUSH Mission on Contract / Outsourcing basis.The total number of vacancies is (107) One Hundred and Seven.The eligibility criteria, details of vacancies, and guidelines for submission of applications are available on the following websites: 1.http//:apmsrb.ap.gov.in/msrb/ 2.https://hmfw.ap.gov.in 3. https://ayush.ap.gov.in

| Sl. No. | Name of the Post | No of Vacancies | Mode of Recruitment |
|---|---|---|---|
| 1 | Senior Program Manager | 1 | Contract Basis |
| 2 | Finance Manager | 1 | Contract Basis |
| 3 | District Program Manager | 26 | Contract Basis |
| 4 | Psychiatrist (On call) | 3 | Contract Basis |
| 5 | AYUSH Doctor (Ayurveda) | 51 | Contract Basis |
| 6 | AYUSH Doctor (Homoeopathy) | 15 | Contract Basis |
| 7 | AYUSH Doctor (Unani) | 6 | Contract Basis |
| 8 | Yoga Instructor | 4 | Outsourcing Basis |
| | TOTAL | 107 | |

Interested candidates are requested to apply through online from 01.11.2025 to 15.11.2025 up to 11.59 pm.

Dated : 29.10.2025 Sd/- M.V. Suryakala, Member Secretary,APMS, RECRUITMENT Mangalagiri

DIPR RO No.4532PP/CL/ADVT/1/1/2021-22, Dt: 30.10.2025

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆయుష్ విభాగంలో వివిధ పోస్టులకు కాంట్రాక్ట్/ అవుట్సోర్సింగ్ పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

మొత్తం ఖాళీలు: 107

ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు:

01.11.2025 నుండి 15.11.2025 వరకు (రాత్రి 11:59 వరకు) దరఖాస్తు, అర్హతలు పూర్తి వివరాలు కోసం వెబ్‌సైట్లు:


# పాత డీజిల్ బస్సులతో ఏపీఎస్ఆర్టీసీ సరికొత్త ప్రయోగం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

ఆంధ్రప్రదేశ్‌లో పాత డీజిల్ సూపర్ లగ్జరీ బస్సులను ఎలక్ట్రిక్ ఏసీ బస్సులుగా మార్చేందుకు అధికారులు వినూత్న ప్రయోగం చేపట్టారు. చిత్తూరులో ఈ ప్రక్రియ మొదలైంది. బెంగళూరు, పుణె సంస్థల సహకారంతో బస్సులను మార్చనున్నారు. ఈ మార్పులతో నిర్వహణ ఖర్చులు సగానికి తగ్గి, పర్యావరణానికి మేలు జరుగుతుందని అంచనా వేస్తున్నారు. విజయవంతమైతే మరిన్ని బస్సులు అందుబాటులోకి వస్తాయి. ముందుగా ఒక బస్సుతో ఈ ప్రయోగం చేస్తున్నారు.

# అమరావతి సమాచారం ఏపీలో డిసెంబరు 10వ తేదీన టెట్ పరీక్ష




**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్ 2025) నిర్వహణకు నోటిఫికేషన్ శుక్రవారం విడుదల కానుంది. డిసెంబరు 10న పరీక్ష నిర్వహించ నున్నారు. వచ్చే ఏడాది జనవరి 19న ఫలితాలు ప్రకటించనున్నారు. కంప్యూటర్ బేస్డ్ ఆన్లైన్ పరీక్షల నోటిఫికేషన్, సమాచార బులెటిన్, పరీక్షల షెడ్యూలు, సిలబస్, అభ్యర్థులకు సూచనలు, విధి విధానాల్ని %ష్ట్రజూ:7/వ2ఎం.ఖజూ.ఎటంం.అఅ% వెబ్సైట్లో ఉంచామని టెట్ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సందేహాలుంటే సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 8121947387, 8125046997, 7995649286, 7995789286, 9963069286, 6281704160

టెట్ షెడ్యూల్ ఇదీ..

నోటిఫికేషన్, సమాచార బులెటిన్: 24.10.2025

ఫీజు చెల్లింపు, దరఖాస్తుల స్వీకరణ: అక్టోబర్ 24 నుంచి నవంబర్ 23 వరకు ఆన్లైన్ మాక్‌టెస్ట్: 25/11/2025

హాల్ టికెట్ల డౌన్లోడ్: 3/12/2025 నుంచి

పరీక్ష తేదీ:10/12/2025

సెషన్ 1 ఉదయం 9:30 నుంచి 12:00

సెషన్ 2 మధ్యాహ్నం 2:30 నుంచి 5:00

కీ విడుదల: 2/1/2026 కీ పై అభ్యంతరాల స్వీకరణ: 2/1/2026 నుంచి 9/1/2026 వరకు

తుది కీ విడుదల: 13/1/2026 ఫలితాల ప్రకటన: 19/1/2026

# ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన గుండుమోలు భాను పూర్ణిమ (22), భర్త సుధాకర్ విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు.




**ఏలూరు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

ప్రేమ వివాహం చేసుకున్న ఈ దంపతులకు మూడేళ్ల కుమారుడున్నాడు. ఇరువురూ విషం సేవిస్తున్న సెల్ఫీ వీడియోను సైతం స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపించారు. అదే గ్రామానికి చెందిన కటారి మోహన్ అనే వ్యక్తి 15 రోజుల క్రితం మాయమాటలు చెప్పి భాను పూర్ణిమను బయటకు తీసుకు వెళ్లాడు. దీంతో పూర్ణిమ భర్త సుధాకర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కొన్ని రోజులు గడిచిన తర్వాత పూర్ణిమ తిరిగొచ్చింది. మళ్లీ కటారి మోహన్ అనే వ్యక్తి వారి జీవితంలోకి ప్రవేశించడం వల్లే తాము మానసికంగా కుంగిపోయామని పూర్ణిమ, సుధాకర్ జంట సెల్ఫీ వీడియో తీసుకుని అందరికీ పంపించారు.

# జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు

**పార్టీ గుర్తుతో ఓటర్ స్లిప్పులు పంచుతున్నారని ఆరోపణ**
**రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి**
**ఆర్వో ఆదేశాలతో కేసు నమోదు చేసిన బోరబండ పోలీసులు**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు నమోదైంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారన్న ఆరోపణలపై బోరబండ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. పార్టీ గుర్తుతో కూడిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుతో ఉన్న ఓటర్ స్లిప్పులను ప్రజలకు పంచుతున్నారని కాంగ్రెస్ మీడియా, కమ్యూనికేషన్ ఛైర్మన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ఇది ఎన్నికల నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నేరుగా రిటర్నింగ్ అధికారికి (ఆర్వో) లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి చేసిన ఫిర్యాదును స్వీకరించిన రిటర్నింగ్ అధికారి, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఆర్వో ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన బోరబండ పోలీసులు, మాగంటి సునీతపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

# ట్రాక్టర్ మట్టికి రూ.750 సీనరేజ్

చీమకుర్తి (ప్రకాశం జిల్లా) : ట్రాక్టర్ మట్టికి రూ.750 సీనరేజ్ కట్టాలని ఎఎంఆర్ సంస్థ ప్రతినిధులు ట్రాక్టర్‌ను నిలిపివేయడంతో ఆ సంస్థపై ప్రజాగ్రహం పెల్లుబికింది. ప్రకాశం జిల్లా చీమకుర్తి ప్రాంతంలో సీనరేజ్ వసూలును ఎఎంఆర్ కార్పొరేట్ సంస్థకు అప్పగించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానిక ఫ్యాక్టరీ, ట్రాక్టర్, ట్రాలీ యజమానులు, కార్మికులు, చేతివృత్తుల వారు శుక్రవారం ఒంగోలు- కర్నూలు రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఎల్లయ్య నగర్ సెంటర్‌లోని స్వాతి పెట్రోల్ బంకు సమీపంలో మట్టిని తీసుకొస్తున్న ట్రాక్టర్‌ను ఎఎంఆర్ చెక్‌పోస్ట్ వద్ద నిలిపివేశారు. మట్టికి సీనరేజ్ కట్టాలని ఒత్తిడి చేశారు. మట్టికి సీనరేజ్ కట్టడం ఏమిటని రైతు నిలదీశారు.

# మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు

## ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్తో పాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.





**ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

నాడు పస్రా పి ఏ సి ఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన. ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్

చల్వాయి గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం(ఐకేపీ) సంఘాల వారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు విషయంలో నిర్వహుకులు ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతులకు సహకరించాలని చెప్పారు

రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాన్ని వినియోగించుకోవాలని రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు

కలెక్టర్ దివాకర టీ ఎస్ మాట్లాడుతూ అధికారులు గానీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు గానీ ఎటువంటి పొరపాట్లు చేయకూడని చెప్పారు ఎవరైనా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి గారు, డీసీఓ, డీఎం గారు,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్,గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగుల వెంకటకృష్ణ,సీనియర్ నాయకులు,జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత క్రాంతి,జిల్లా నాయకులు అనిల్ యాదవ్ ,రైతులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా భద్రాచలంలో రన్ ఫర్ యూనిటీ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు






**భద్రాచలం నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

భద్రాచలంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా "జాతీయ ఐక్యత దినోత్సవం"ను పురస్కరించుకుని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ – 2కే రన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ రన్ భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నుండి జూనియర్ కళాశాల గ్రౌండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత ఐక్యతకు ప్రతీక అని, ఆయన స్ఫూర్తితో యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి శివనాయక్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సిఐ నాగరాజు, సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ 2వ కమాండెంట్ ప్రీత సి, ఎస్ఐ సతీష్, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే పోలీసు సిబ్బంది, సిఆర్పిఎఫ్ జవాన్లు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పరుగెత్తారు. రన్ ఫర్ యూనిటీ ద్వారా ఐక్యత, సోదరభావం, దేశభక్తి విలువలను ప్రతీ ఒక్కరూ ఆచరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# నవ దంపతుల వాహనానికి యాక్సిడెంట్

**ఆగి ఉన్న బోలెరో నుండి కొట్టిన బోర్ లారీ**
**ఆరు పల్టీ లు కొట్టిన బొలెర- ముగ్గురు మృతి**
**ఐదుగురు పరిస్థితి విషమం 20మందికి గాయాలు**
**కురవి మండలం సుధన పల్లి వాసులుగా గుర్తింపు**



**కురవి మండలం నివాస్ న్యూస్ అక్టోబర్ 31**

నవ దంపతులను తీసుకొస్తున్న బొలెరో వాహనాన్ని బోర్ లారీ ఢీ కొనడంతో ముగ్గురు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని సూధనపల్లి గ్రామానికి చెందిన యువతికి కురవి ఆలయంలో బుధవారం పెళ్లి జరిగింది. పెళ్లి అనంతరం అత్తగారింటికి వెళ్లిన నవ దంపతులను తీసుకొని రావడన్ని పెళ్లికూతురు బృందం దంపతులను తీసుకొస్తున్న క్రమంలో మార్గం మధ్యలో బహిర్భూమి కోసం బోలోరే వాహనాన్ని ప్రక్కకు ఆపారు. హన్మకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం లోని ఎల్కతుర్తి వద్ద ఆగి ఉన్న బోర్ లారీ వెనుక నుండి ఢీ కోనడం తో బొలెరో వాహనం 6 పల్టీ లు కొట్టింది.వాహనం లో ఉన్న శ్రీనాథ్, స్వప్న కళ మ్మ, అక్కడిక్కడే మృతి చెందారు. 5గురి పరిస్థితి విషమంగా ఉందని,20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని వరంగల్ ఎంజిఎం హస్పిటల్ కు తరలించారు...